




# కరపత్రం

SINCE 2014

ఆదివారం డిసెంబర్ 21 2025 | సంపుటి : 2 | సంచిక : 77 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## ప్రేమించే గుణాన్ని పంచిన
# ఏసు ప్రభువు

- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్
- అజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

హైదరాబాద్,డిసెంబర్20 :



ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

## కెసిఆర్ అధ్యక్షతన నేడు
# బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్



హైదరాబాద్,డిసెంబర్20 : తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టాం÷-ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# పంచాయితీ ఫలితాలో రేవంత్ డంగ్

» ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే
» కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు
» తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్20 :
ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.




మిగతాది 2లో




## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# సిట్ దూకుడు

- ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం
- ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు

హైదరాబాద్,డిసెంబర్20:
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది.కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది.

2లో..



మిగతాది 2లో

# విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

తాళ్లపాలెంలో ముస్తాబుకు చంద్రబాబు శ్రీకారం

అనకాపల్లి,డిసెంబర్20 :
పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు.



# బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

» కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్20 :
పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు.



## రౌడీయిజం చేస్తే..
# యోగీ బాట పడతాం

» కాలుకు కాలు..చేయికి చేయి తీస్తాం
» రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం
» ప్రజల కోసం కూటిమిగా కలసి సాగుతున్నాం
» మీ ఉడత బెరిదింపులకు భయపడేది లేదు
» వైకాపా నేతలకు డిప్యూటి సిఎం పవన్ ఘాటు హెచ్చరిక
» పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం

కాకినాడ,డిసెంబర్20 :
వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా..

2 లో

# రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

» అప్పుడు మిమ్ములను డ్యాన్స్ ఆడిస్తాం
» కాంగ్రెస్‌పై మాజీమంత్రి తలసాని వ్యాఖ్యలు

హైదరాబాద్,డిసెంబర్20 :
కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పుకునే ఆ పది మంది ఎమ్మెల్యేల జీవితం 'సిగ్గులేని సంసారం'అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు చేశారు.



2లో..

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

» అప్రమత్తంగా ఉండాల్సిందే
» ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్,డిసెంబర్20 :
ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..



2లో..

# రౌడీయిజం చేస్తే.. యోగీ బాట పడతాం

మొదటిపేజీ తరువాయి

లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణా రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి అంటూ హెచ్చరించారు. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు.

వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఫలితాలో రేవంత్ డంగ్

మొదటిపేజీ తరువాయి

సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. ఫైనాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైె కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపొందించే కార్యక్రమమని పేర్కొంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్‌ను సీఎం ముందు తెలియజేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

## ప్రజల అర్జీలకు అప్పటికప్పడే పరిష్కారం

-ప్రజాదర్బార్ సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణ ఆదేశాలు

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 79వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్ ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్ ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. వైకాపా హయాంలో ఆ సర్క్యులర్ ను అమలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని మంత్రి దృష్టికి తెచ్చారు.6 వేలకు పైగా ఓటర్లు కలిగిన అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీని విభజించాలని గ్రామస్థులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులమనే కక్షతో వైకాపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైకాపాకు చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలెంకు చెందిన ఎమ్.శారదాంబ, ఎమ్.సునీత కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## దేశ వ్యతరిఏక శక్తులతో రాహుల్ చేతులు

: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనపై భారతీయ జనతా పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. విదేశీ పర్యటనలో దేశ వ్యతిరేక శక్తులతో ఆయన చేతులు కలుపుతున్నారని ఆరోపించింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టింది. అమెరికాకు చెందిన బిలియనీర్ జార్జ్ సోరోస్ రాహుల్‌కు సంబంధాలు ఉన్నాయనంటూ మరోసారి ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. విదేశీ గడ్డపై దేశ వ్యతిరేకత శక్తులతో రాహుల్ గాంధీ చేతులు కలుపుతున్నారు. రాహుల్ గాంధీ, జార్జ్ సోరోస్ పేరుకే ఇద్దరు వ్యక్తులు. కానీ, వారి ఆత్మ ఒక్కటే' అని భాటియా వ్యాఖ్యానించారు. జర్మనీ పర్యటనలో బెర్లిన్‌లోని హెర్టీ స్కూల్ ప్రెసిడెంట్ కార్నిలియా వోల్‌తో రాహుల్ గాంధీ భేటీ అయిన ఫొటోను ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. భారత వ్యతిరేక శక్తులతో రాహుల్ చేతులు కలుపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని ఆరోపించారు. జార్జ్ సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సెంట్రల్ యూరోపియన్ యూనివర్సిటీకి ఆమె ట్రస్టీ అని భాటియా పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు, సమావేశాల సమయంలో రాహుల్ గాంధీ ఇలా తరచూ విదేశీ పర్యటనలు చేయడం కొత్తేమి కాదన్నారు. తన పర్యటనలో భారత్ పట్ల ద్వేషం, దేశ సమగ్రతను

## ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

మొదటిపేజీ తరువాయి

'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

## రాష్ట్రాభివృద్ధికి అడ్డంఇకగా జగన్: మంత్రి సవిత

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ పని అని మంత్రి సవిత విమర్శించారు. జగన్ ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని ఎద్దేవా చేశారు. పీపీపీకి వైకాపా ఎంపీలు దిల్లీలో మద్దతిస్తారు..కానీ, గల్లీలో మాత్రం డ్రామాలాడుతారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్‌కు ఇష్టం లేదన్నారు. చంద్రబాబు ఎంతో దూరదృష్టితో అభివృద్ధిలో అడుగులు వేస్తున్నారని అన్నారు.

కోడికత్తి, గులకరాయి డ్రామాలాడిన జగన్.. ఇప్పుడు సంతకాల డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. వైకాపా హయాంలో వైద్య కళాశాలలకు జగన్ సున్నా ఖర్చు చేశారని విమర్శించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు, కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని, జగన్ మాటలను జనం నమ్మే పరిస్థితి లేదన్నారు. జగన్ తన విధ్వంస రాజకీయాలు మానాలని అన్నారు.

## బిఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు

చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

మొదటిపేజీ తరువాయి

శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పీకర్ విచిత్రమైన తీర్పు ఇచ్చారని, ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉంటే తమతోపాటు వచ్చి కూర్చోవాలని సవాల్ విసిరారు. 'చేర్చుకున్న వాళ్లు మా వాళ్లు కాదు' అని కాంగ్రెస్ చెబుతోందని ఎగతాళి చేశారు. కేసీఆర్.. తెలంగాణ సాధన వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లేకపోతే వారికి పదవులే లేవని తలసాని చెప్పారు. 'ఇంకా రెండేళ్లే... తర్వాత మనమే వస్తాం. ఎలా డ్యాన్స్ ఆడిస్తామో అలా ఆడిస్తాం' అని తలసాని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సీఎం రేవంత్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీతో కాంగ్రెస్ మోసం చేసిందని, సంక్షేమ నిధులు ఎమ్మెల్యేల ఇళ్ల నుంచి వస్తున్నాయా అని ప్రశ్నించారు. సచివాలయం, ప్రజాభవన్ బాగాలేవని కాంగ్రెస్ అంటోంది.. మరి.. రోజూ అక్కడే ఎందుకు కూర్చొంటారని తలసాని ఎద్దేవా చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇలాంటి దరిద్రమైన ప్రభుత్వం చూడలేదని తలసాని అన్నారు. రాష్ట్రంలో 25 ఏళ్ల వరకు కాంగ్రెస్ అనే మాటే రాదని తలసాని జోస్యం చెప్పారు.

# జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యం

**» మొరాయిస్తున్న యూబీడీ పోర్టల్**
**» కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు**

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 20, 2025**

రాష్ట్రవ్యాప్తంగా పురపాలికలు, నగరపాలికలలో జనన, మరణ ధ్రువపత్రాల జారీ ప్రక్రియకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. రెండు నెలలుగా తరచూ సర్వర్ మొరాయింపు సహా అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం, జారీ ప్రక్రియ వారాల తరబడి కొనసాగుతుండటంతో దరఖాస్తుదారులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామాలతో పెండింగ్ దరఖాస్తుల సంఖ్య పెరిగిపోతోందని, లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, వారికి సమాధానం చెప్పలేకపోతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**టీకా నుంచి బీమా వరకు అన్నింటికీ అవసరమే...**

పుట్టిన పిల్లలకు టీకా వేయించాలన్నా, కుటుంబంలో ఎవరైనా మరణించిన పక్షంలో బీమా సహా ఇతర ప్రయోజనాలు పొందాలన్నా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. ఒకప్పుడు వీటి కోసం దరఖాస్తు చేసి, నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఆన్‌లైన్ జారీ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ ప్రకారం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే.. సంబంధిత పట్టణ స్థానిక సంస్థల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పత్రాలు జారీ చేస్తారు. వాటిని మీసేవా కేంద్రాల ద్వారానే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ దరఖాస్తు, పత్రాల జారీ ప్రక్రియ అంతా యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్(యూబీడీ) పోర్టల్ ద్వారానే జరుగుతోంది.

**కొండలా పేరుకుపోతున్నాయి...**

సాంకేతిక కారణాలతో దాదాపు రెండు నెలలుగా యూబీడీ పోర్టల్ తరచూ మొరాయిస్తోంది. దాంతో దరఖాస్తుదారులు గగ్గోలు పెడుతున్నారు. 'ప్రభుత్వం నుంచి పొందాల్సిన ఇంచుమించు ప్రతి సేవకూ జనన, మరణ ధ్రువపత్రాలు అవసరమైంది. ఉదాహరణకు ఆధార్‌కార్డు నిత్య జీవితంలో భాగమైంది. కొత్త ఆధార్‌కార్డు పొందాలన్నా, ఉన్న కార్డులో తప్పులు సరిదిద్దుకోవాలన్నా, విద్యా సంస్థల్లో సీటు పొందాలన్నా జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. అలానే మరణ ధ్రువీకరణ పత్రం లేకుండా సంబంధిత కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రయోజనాలు అందే అవకాశం లేదు. దాంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం నిత్యం రాష్ట్రవ్యాప్తంగా 300-500 కొత్త దరఖాస్తులు వస్తుంటాయి. పోర్టల్‌లో సాంకేతిక సమస్యతో దరఖాస్తుల అపలోడ్, డౌన్‌లోడ్‌లో జాప్యం జరుగుతుండటంతో దరఖాస్తులు కొండలా పేరుకుపోతున్నాయి' అని ఉద్యోగులు వాపోతున్నారు.

**ఎన్ఐసీ దృష్టికి తీసుకెళ్లాం**

'ప్రస్తుతం యూబీడీ పోర్టల్ నిర్వహణ బాధ్యతలను నేషనల్ ఇనార్మేటిక్ సెంటర్(ఎన్ఐసీ) చూస్తోంది. పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు మా దృష్టికి వచ్చాయి. ఈ విషయమై ఎన్ఐసీని సంప్రదించాం. సిబ్బంది కొరత ఉందని సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఆ మేరకు వారికి సహాయం చేసేందుకు మా శాఖ నుంచి కొంతమంది సిబ్బందిని కూడా పంపాం. అయినా తరచూ పోర్టల్ మొరాయిస్తోందంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుంది' అని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**– రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 20 కరపత్రం ప్రతినిధి**

రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా?రావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డిజిపి మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టిసి, రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు, ఇన్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31 రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఫిజిక్స్ వాలా డిజిటల్ యూనివర్సిటీ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్20, 2025.**



ఆన్‌లైన్ ఎడ్యుటెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా రాష్ట్రంలో డిజిటల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనుంది. ఇటీవల గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో ఆ సంస్థ ఎంఓయూ కుదుర్చుకుంది. ప్రస్తుతం ఆ సంస్థ జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ లాంటి వివిధ జాతీయ ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తోంది. తాజాగా డిజిటల్ వర్సిటీని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. బీసీఏ, బీబీఏ, బీకాం, బీబీఎం తదితర కోర్సులను అందిస్తామని ఆ సంస్థ ఎంఓయూలో పేర్కొంది. ప్రస్తుతం కేరళలో మాత్రమే పూర్తిస్థాయి డిజిటల్ విశ్వవిద్యాలయం ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం జాతీయ డిజిటల్ వర్సిటీని నెలకొల్పుతామని 2022-23 బడ్జెట్ సందర్భంగా ప్రకటించగా.. అది కార్యరూపం దాల్చలేదు. అయితే, డిజిటల్ వర్సిటీ ఏర్పాటుకు యూజీసీ మార్గదర్శకాలు ఏమిటి? ఆన్‌లైన్ డిగ్రీలు చెల్లుబాటు అవుతాయా? తదితర అంశాలపై విద్యాశాఖ పరిశీలన చేస్తున్నట్లు సమాచారం.

## 1,052 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నేటి నుంచి కౌన్సెలింగ్



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 20, 2025.**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1,052 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. బోధనాసుపత్రులతోపాటు జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పోస్టులను జోన్‌లవారీగా భర్తీ చేయనున్నారు. దీనికి ప్రజారోగ్య సంచాలక విభాగం శుక్రవారం కౌన్సెలింగ్ షెడ్యూలును ఖరారు చేసింది. చార్మినార్(జోన్6)లో 174 మంది ఎల్‌టీల భర్తీకి శనివారం కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జోగులాంబలో 162, యాదాద్రి 134, రాజన్న సిరిసిల్ల 139, భద్రాద్రి 153, బాసర 108, కాళేశ్వరం జోన్‌లో 182 మందికి పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఆదివారానికి ఈ ఏడు జోన్‌లలో కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. ఇప్పటికే సర్కారు దవాఖానాల్లో పొరుగు సేవలు, ఒప్పంద పద్ధతిలో ఎల్‌టీలు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు. వీరికి నియామక ప్రక్రియలో 20 మార్కుల వెయిటేజీ ప్రయోజనం దక్కింది. అయితే ఎల్‌టీ గ్రేడ్-1 పదోన్నతుల కోసం అర్హులు సుమారు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. పదోన్నతుల ప్రక్రియ కూడా పూర్తిచేస్తే మరో వందకుపైగా ఎల్‌టీ గ్రేడ్-2 ఖాళీలు ఏర్పడేవని వారు అంటున్నారు.

# న్యాయవాదులకు అందుబాటులో ఉంటా

**– న్యాయవాదుల రక్షణ చట్టం కోసం కృషి చేస్తా.**
**– బార్ కౌన్సిల్ కు పోటీచేయు అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్**





**హుజురాబాద్, కరపత్రం ప్రతినిధి లీగల్ రిపోర్టర్ డిసెంబర్ 20:**

న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా న్యాయవాదులను అభ్యర్థించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ మన ఉమ్మడి జిల్లా చెందిన న్యాయవాది వామణారావు దంపతుల హత్య నడి రోడ్డు పై పట్టపగలు జరిగిన తీరు తెలిసిందే అదే విదంగా రాష్ట్రం లోని పలు ప్రాంతాలలో న్యాయ వాదుల పై దాడు లు జరుగుతున్నాయి.కావున తనను గెలిపిస్తే న్యాయవాద రక్షణ చట్టం కొరకు రాష్ట్రంలోని న్యాయవాదులను కలుపుకొని పోరాటం చేస్తానని ప్రతిజ్ఞ చేసారు ..సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదులకు ఇప్పుడు ఇస్తున్న డెత్ బెనిఫిట్ ను రూ.లు 10 లక్షల నుండి 20 లక్షలకు పెంపుదలకు కృషి చేస్తానని అన్నారు. న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు,మరియు హెల్త్ కార్డు లేని వారికీ మరియు నూతన న్యాయ వాదులకు కొత్త కార్డు లు ఇచ్చుటకు మరియు 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైద్రాబాద్ తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 crpc వలన న్యాయవాధులకు ఆర్థికంగా నష్టం ఉన్నందువలన దాని సవరణ కొరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వలపై ఒత్తిడి తెస్తానాని తెలుపుతూ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావటానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు
ఎంపటి అరుణ్, వైస్ ప్రెసిడెంట్ నూతన శ్రీనివాస్, సీనియర్ వెంకటేశ్వరావు,గూడూరు సత్యనారాయణ రెడ్డి, ముక్కెర రాజు, గుసుకలా శ్రీను, నల్ల భోమ్ రెడ్డి, శేషయ్య, ములుగురు సదయ్య, అమరేందర్ రెడ్డి, ఆడెపు లింగయ్య, కామని సమ్మయ్య, ములుగు కొండయ్య, మట్ట తిరుపతి,కోడికట్ల మురళి, మధుబాబు, మచ్చికట్ల శ్రీనివాస్,
జూనియర్ న్యాయవాదులు వేంకట కుమార్, విక్రమ్, వంశీ, హరికృష?,హరిహారన్, బండి రమేష్, బండి రవీందర్, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, ఆకుల శ్రీనివాస్ ఎం. మౌనిక, వి.మాధవి,దివ్య, సుకన్య, తదితరులు పాల్గొన్నారు...

## వెల్‌నెస్ సెంటర్లలో వైద్య సేవల విస్తరణ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 20, 2025.**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం**



ఉద్యోగులు, జర్నలిస్టులకు మరింత మెరుగైన వైద్యం అందించేలా ఎంప్లాయిస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్(ఈజేహెచ్ఎస్) వెల్‌నెస్ సెంటర్లలో సేవలను విస్తరించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి రాజనర్సింహ ఆదేశించారు. ఈ అంశంపై హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, డీఎంఈ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈజేహెచ్ఎస్ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్యసేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 12 వెల్‌నెస్ సెంటర్లను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నిర్వహిస్తోంది. సేవల విస్తరణలో భాగంగా.. ఖైరతాబాద్, కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను నిమ్స్‌కు, మిగిలిన 10 సెంటర్లను?? మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఇటీవలే నిర?యం తీసుకుంది. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, ??, డెర్మటాలజీ వంటి స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్‌నెస్ సెంటర్లలో అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. వెల్‌నెస్ సెంటర్లలో మందులు లేవంటూ ఫిర్యాదులు వచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో ఓపీ బుక్ చేసుకునేందుకు వీలుగా యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

# డిసెంబర్ 29 నుండి ప్రజావాణి యధాతథం

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 20 కరపత్రం ప్రతినిధి**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా డిసెంబర్ 22 సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ, డిసెంబర్ 29 నుండి యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# DPDP మీ ఫోన్ నంబరుకు రక్ష..

- వ్యక్తిగత సమాచారానికి భద్రత దిశగా అడుగులు
- డీపీడీపీ నిబంధనల అమలు షురూ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్20, 2025**
డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత సమాచారానికి రక్షణ కల్పించేందుకు కేంద్రం 2023లో తీసుకొచ్చిన డీపీడీపీ చట్టానికి సంబంధించిన నిబంధనలు అమలులోకి వచ్చాయి. నవంబరు 14 నుంచి కొన్ని అమలులోకి రాగా ఏడాది తర్వాత ఇంకొన్ని, 18 నెలల తర్వాత మరికొన్ని అమలులోకి రాబోతున్నాయి. ఈ లెక్కన 2027 మే 14 నుంచి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ)చట్టం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది. దుకాణానికి వెళ్లినప్పుడో, ఈకామర్స్ ద్వారా సరకులు కొన్నప్పుడో, క్యాబ్ బుక్ చేసుకున్నప్పుడో... ఇలా వివిధ సందరాల్లో ఇచ్చే ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడీ వంటి డిజిటల్ సమాచారం దుర్వినియోగం అవుతున్న సంగతి



తెలిసిందే. అందుకే డిజిటల్ సమాచారానికి రక్షణ కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం డీపీడీపీ చట్టం తీసుకొచ్చింది. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నెలలోనే నిబంధనలు రూపొందించినప్పటికీ వాటిపై ప్రజల అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత అవసరమైన మార్పులు చేర్పులు చేసి నవంబరు 13న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిబంధనల్లో మొత్తం 23 సెక్షన్లు ఉన్నాయి. వీటిలో సెక్షన్ 1, 2, 17, 18, 19, 20, 21 తక్షణమే అమలులోకి వచ్చాయి. సెక్షన్ 4 మాత్రం గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన ఏడాదికి అంటే 2026 నవంబరు 13వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది. ఇక సెక్షన్ 3 తోపాటు 5 నుంచి 16, 22, 23 సెక్షన్లు మాత్రం 18 నెలల తర్వాత నుంచి అమలులోకి వస్తాయి. అనుమతి లేకుండా సమాచారాన్ని తీసుకున్నా, తీసుకున్న సమాచారాన్ని ఇతరత్రా వాడుకున్నా, చివరకు చోరీ అయినా సంబంధిత సంస్థే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆరోపణలు నిరూపణ అయితే రూ.250 కోట్ల వరకూ జరిమానా విధించవచ్చు.

**- తక్షణం అమలులోకి వచ్చేవి...**

డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఛైర్‌పర్సన్, సభ్యుల ఎంపికకు క్యాబినెట్ కార్యదర్శి, న్యాయ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనార్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో సెర్చ్ కమిటీ ఏర్పాటు.

**సెర్చ్ కమిటీ సూచించిన వారిని నియమించడం.**

ఛైర్‌పర్సన్, బోర్డు సభ్యుల వేతనాలు, బోర్డు సమావేశాలకు సంబంధించి తేదీలు నిర్ధారించడం, ఈ సమావేశాలకు సంబంధించిన విధి విధానాలు, తీర్మానాలు ప్రతిపాదించడం.
ఫిర్యాదు లేదా సమాచారం వచ్చినప్పుడు ఆరు నెలల్లో విచారణ పూర్తి చేయడం. ఒకవేళ ఏదైనా కారణాల వల్ల వీలుపడకపోతే గడువు మరో మూడు నెలలు పెంచుకునే వెసులుబాటు.
విచారణకు ఎవరూ భౌతికంగా హాజరుకావాల్సిన పనిలేదు.ఆన్‌లైన్ ద్వారానే వాదన వినిపించవచ్చు.
ఈ బోర్డు జారీ చేసే ఆదేశాలను విభేదించేవారు అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు.

**ఏడాది తర్వాత అమలులోకి వచ్చేవి..**

వ్యక్తిగత సమాచారం సేకరించేందుకు సంస్థలు కంటెంట్ మేనేజర్లను నియమించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత సంస్థ సమర్పించే వివరాల ఆధారంగా డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆ నియామకంపై నిర?యం తీసుకుంటుంది. సంతృప్తి చెందితే నియామకాన్ని ఆమోదించే, లేదంటే తిరస్కరించే అధికారం బోర్డుకు ఉంటుందనే నిబంధన ఏడాది తర్వాత అమలులోకి వస్తుంది.

**18 నెలల తర్వాత..**

వ్యక్తిగత సమాచారం నమోదుకు అవలంబించాల్సిన పద్ధతులు, దానికి రక్షణ, ఒకవేళ సమాచారం చౌర్యానికి గురైతే తీసుకోవాల్సిన చర్యలు, తమ సమాచారం దుర్వినియోగం అయినట్లు బాధితుడు అనుమానిస్తే ఫిర్యాదు చేసే విధానం, దానికి సంబంధించి జరిగే విచారణ, తీర్పు వంటివి 2027 మే 13 తర్వాత నుంచి అమలులోకి వస్తాయి.

## సమస్యల పరిష్కారం కోసం విద్యార్థినుల ధర్నా



**కరపత్రం ప్రతినిధి,ఆసిఫాబాద్ జిల్లా (డిసెంబర్ 20, 2025)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, విద్యార్థినిలు శనివారం రోజున తరగతులు బహిష్కరించి రోడ్డుపై బైఠాయించారు. పాఠశాల ఎస్.ఓ. తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని, మానసికంగా వేధిస్తున్నదని, విద్యార్థినిలను వారి తల్లిదండ్రులను అకారణంగా అనుచిత వాక్యాలు చేస్తూ దూషిస్తున్నదని, విద్యార్థినిలు వారి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులు మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ మేడం విద్యార్థినీలను, వారి కుటుంబ సభ్యులను ఆ కారణంగా, విద్యార్థులను కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్నదని ఆరోపించారు. అంతేకాకుండా నాణ్యమైన ఆహారం అందించడం లేదని, విద్యార్థినీలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లను సైతం ఇవ్వడం లేదని తెలిపారు. ఎస్. ఓ. మేడం వద్దె వద్దంటూ నినాదాలు చేశారు. ఎస్. ఓ మేడం అనుచిత వ్యవహారాశైలి వలన, తాము సరైన విధంగా శ్రద్ధగా చదవలేక పోతున్నామని, పాఠాలు అభ్యసించలేకపోతున్నామని తెలిపారు. ఎస్.ఓ.పై తగు చర్యలు తీసుకొని తమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వచ్చి తమ పాఠశాల సమస్యలు, ఎస్.ఓ.పై శాఖాపరమైన చర్యలు తీసుకునే దాకా ధర్నా కొనసాగిస్తామని తెలిపారు. అప్పటివరకు ధర్నా విరమించేదిలేదని భీష్మించుకొని కూర్చున్నారు. స్థానిక మండల ఎస్సై , పాఠశాల విద్యార్థినులతో మాట్లాడి నచ్చ చెప్పడానికి ప్రయత్నించగా, ససేమీరా అంటూ విద్యార్థులు ధర్నా కొనసాగించారు. ఈ ధర్నాకు మద్దతుగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో వైసిపికి షాక్ 50 మంది మూకుమ్మడి రాజీనామా

తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.. గోపాలపురం మండలానికి చెందిన సుమారు 50 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకేసారి మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. గోపాలపురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎప్పటి నుంచో విభేదాలు నడుస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం, నియోజవర్గ ఇన్‌చార్జ్ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నారు. దీంతో ఆ ఇష్యూ కాస్తా చిలికిచిలికి గాలి వానగా మారింది. పార్టీ నాయకులు.. మండల స్థాయి నేతలను, గ్రామ స్థాయిలో ఉన్న నాయకులను పట్టించుకోవడంలేదని అలక వహించారు. ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో మాజీ శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, గోపాలపురం వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు వారా సంగీత, పంచాయతీ ఉప సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, గోపాలపురం గ్రామ సచివాలయ కన్వీనర్ ముద్దన మురళి, 50 మంది నాయకులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరంతా రానున్న రెండు రోజుల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీరంతా గోపాలపురం ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సమక్షంలో పార్టీలో చేరేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. కాగా పంచాయతీ ఎన్నికలు 2026 మార్చి తర్వాత జరగనున్న నేపథ్యంలో గోపాలపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇది భారీ షాక్ అని చెప్పవచ్చు.

## విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను ఈ సందర్భంగా కొనియాడారు.

## పార్లమెంట్లో ఆమోదించిన నూతన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

- వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో చట్టం ప్రతులను దగ్ధం చేసిన ఎస్కేయం నాయకులు

**వరంగల్, కరపత్రం ప్రతినిధి ప్రతినిధి డిసెంబర్ 20:**
గత నాలుగు రోజుల క్రితం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించిన నూతన ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మార్చా ఎస్ కే యం ఆధ్వర్యంలో చట్టం ప్రజలను దగ్ధం చేశారు.
మోడీ ప్రభుత్వం ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో హఠాత్తుగా ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఇందులో గ్రామీణ పేదల, ఉపాధి అవకాశాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అన్నారు.క్రమక్రమంగా ఉపాధి హామీ పని దినాలు ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఈ నూతన చట్టం తీసుకువచ్చారని వారన్నారు.గతంలో వందరోజుల పని దినాలు మాత్రమే ఉంటే రైతు సంఘాలు 200 పని దినాలు కావాలని ఆందోళన చేస్తుంటే మోడీ ప్రభుత్వం మాత్రం 125 రోజులు పని దినాలుగా ప్రకటించిందని వాస్తవానికి ఇది కూడా అమలు కాదని






వారు తెలిపారు.
ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% ఖర్చు చేస్తే ఈ నూతన చట్టంలో కేంద్రం 60 శాతం రాష్ట్ర 40 శాతం నిధులు కేటాయించాలని ఉందని వారు అంటూ గతంలోనే అర కోర నిధులు, మంజూరు చేసేదని, ఇప్పుడు ఆ కొంత నిధులు కూడా రావని అన్నారు.
మోడీ ప్రభుత్వం ఎన్డీఏ వ్యతిరేక రాష్ట్ర ప్రభుత్వాలపై కక్ష తీసుకునేందుకు ఇది బాగా ఉపయోగపడుతుందని వారన్నారు .
భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 40 కోట్లకు పైగా వ్యవసాయ కూలీలు ఈ ఉపాధి హామీ పథకం కింద ఎంతో కొంత లబ్ధి పొందుతున్నారని ఈ నూతన చట్టం వల్ల ఉపాధి అనేది హక్కుగా కాక ప్రభుత్వం ఇచ్చే బిక్షగా మారిందని వారు విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు .రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ డిమాండ్ల సాధనకు ఐక్య ఆందోళనలు చేపడతామని కేంద్ర , ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు మరియు ఓదెల రాజయ్య , ఊరటి హంసల్ రెడ్డి బొల్లు ఎల్లయ్య బొజ్జం కమలాకర్ యారా ఐలయ్య జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మానేరుపై బ్రిడ్జి కొరకు 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు

**మంథని, కరపత్రం ప్రతినిధి ప్రతినిధి,డిసెంబర్ 20:**
మంథని మండలం మానేరుపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మరియు
ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామరకుంట రోడ్డు వరకు 9.530మీటర్ల అప్రోచ్ రోడ్డు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన
తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మరియు ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %=ఒదీ% శాఖ నుండి గౌరవ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఈ రోజు



మంజూరు కావడం జరిగింది
పెద్దపల్లి జిల్లా, మంథని మండల ప్రజలు, ఇతర మండలాల ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, మహారాష్ట్రకు, కాళేశ్వరం దేవాలయానికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి, ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేయాలని సంకల్పించి వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు ఈ రోజు ఆరెంద మీదుగా దామెరకుంట వరకు ఆర్ అండ్ బి శాఖ నుండి 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు
ఈ బ్రిడ్జి నిర్మాణం వలన మంథని,




పెద్దపల్లి జిల్లా వారికి కాళేశ్వరం వెళ్ళడానికి 25 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుందని, కాళేశ్వరం టూరిజం డెవలప్మెంట్ కూడా పెరుగుతుందని, మహారాష్ట్ర ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి చాలా వీలు ఉంటుందని, జయశంకర్ భూపాలపల్లి కాటారం వెళ్లడానికి వీలు ఉంటుందని,ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, దామేరకుంట ఈ గ్రామాలలో ప్రజలకు రవాణా పరంగా మరియు వైద్య, విద్య పరంగా చాలా ఉపయోగపడుతుంది, పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కనెక్టివిటీ పెరుగుతుంది
మానేరు పై బ్రిడ్జి అరెంద మీదుగా దామెర కుంట నిర్మాణానికి 203 కోట్ల నిధులు మంజూరు చేసిన గౌరవ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి జిల్లా ప్రజలు, మంథని మండల ప్రజలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు,అరెంద, మల్లారం, వెంకటాపూర్, దామరకుంట గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

## మార్కెట్ వ్యాపారస్తుల ఎన్నికల్లో విజయం సాధించిన తమ్మిశెట్టి విజయ్

**మందమర్రి, డిసెంబర్ 20 కరపత్రం ప్రతినిధి**
పట్టణంలోని మార్కెట్ వ్యాపారస్తులు సంక్షేమ సంఘం అధ్యక్ష పదవి ఎన్నికలలో శనివారం తమ్మిశెట్టి విజయ్ కుమార్ విజయం సాదించారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, మాయా రమేష్ పోటీలో పాల్గొనగా, మొత్తం ఓట్ల సంఖ్య 511, పోలైన ఓట్లు సంఖ్య 482, చెల్లని ఓట్లు 13, తమ్మిశెట్టి విజయ్ కుమార్ కు 300, రాగా, మాయ రమేష్ కు 169 వచ్చాయి, తమ్మిశెట్టి విజయ్ కుమార్, మాయ రమేష్



పై 131 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, మూడవసారి మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. వ్యాపారస్తులకు ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేస్తానని, వ్యాపారస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన వ్యాపారస్తులకు, పోలీస్ శాఖకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.